# మన నగరం మన మెట్రో

హైదరాబాద్ మహా నగరంలో మెట్రోరైలు పరుగులకు అప్పుడే ఏడేళ్లు నిండాయి. 2017 నవంబర్ 28వ తేదీన ప్రజలకు మెట్రో సేవలు ఆరంభమయ్యాయి. ఈ ఏడేళ్లలో హైదరాబాద్ ప్రజా జీవితాన్ని మెట్రో విశేషంగా ప్రభావితం చేసింది. నాగోల్-రాయదుర్గం, మియాపూర్-ఎల్బీనగర్, జేబీఎస్-ఎంజీబీఎస్ కారిడార్లలో మెట్రో సేవలందజేస్తోంది. ఏడేళ్లప్రస్థానంలో ఎన్నో మార్పులు, మరెన్నో మైలు రాళ్లు. 69 కి.మీల పొడవైన మూడు రూట్లలో నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను తరలిస్తున్న మెట్రో ఓ జీవన రేఖలా మారింది. పర్యావరణ హితం, తక్కువ ప్రయాణ సమయం, కుదుపులు, ట్రాఫిక్ జామ్‌లకు తావులేని జర్నీ కావడంతో మెట్రో రైళ్లు ఎప్పుడు చూసినా కిటకిటలాడుతూ కన్పిస్తున్నాయి. దీంతో మాకూ మెట్రో రైలు కావాలనే డిమాండ్ నగరంలో ఊపందుకుంటోంది. దీంతో ఆ దిశగా విస్తరణకు కార్యాచరణ మొదలైంది. ఈ నేపథ్యంలో, శరవేగంగా విస్తరిస్తున్న మహానగరంలో ప్రయాణ కష్టాలను తీరుస్తూ, అన్ని వర్గాల ప్రయాణికులకు మెట్రో మరింత చేరువ కావాలంటే ఏం చేయాలి? ప్రయాణికుల అవసరాల మేరకు ప్రస్తుతం మెట్రో అందుబాటులో ఉందా? ఇంకా ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? కోచ్‌లను అదనంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందా? మెట్రోస్టేషన్ల వద్ద పార్కింగ్ సమస్య ఎలా ఉంది? స్టేషన్లలో సదుపాయాలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏం సదుపాయాలు కావాలి? మెట్రో వేళలు, సరికొత్త రూట్లు తదితర అంశాలపై మీ సందేహాలను తీర్చేందుకు 'సాక్షి'మీ ముందుకు వచ్చింది. మెట్రో రైలుతో మీ అనుభవాలు, దీనికి సంబంధించి మీ సూచనలు, సందేహాలు, ఏమైనా సమస్యలు ఉంటే 89777 94588 వాట్సాప్ నంబర్‌కు టెక్స్ట్, వాయిస్ మెసేజ్ రూపంలో పంపండి. హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మీ ప్రశ్నలకు సమాధానాలిస్తారు. సందేహాలను నివృత్తి చేస్తారు. మెట్రో సేవలు విస్తరణ దిశగా తీసుకోనున్న చర్యలను వివరిస్తారు. వాటన్నింటినీ 'సాక్షి'ప్రచురిస్తుంది.



ఎన్వీఎస్ రెడ్డి

మీతో సాక్షి